ప్రజాశక్తి
ఆదివారం 5 మే 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

# పోస్టల్ బ్యాలెట్‌కు సర్వం సిద్ధం

ఎయు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

- పలుచోట్ల ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు
- నేటి నుంచి విశాఖలో, రేపటి నుంచి అనకాపల్లిలో ఉద్యోగులు ఓటు వినియోగించుకునే అవకాశం

**ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, విశాఖ కలెక్టరేట్ విలేకరి**

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ఒక్కొక్కటీ ప్రారంభమైంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగానికి సంబంధించిన ప్రక్రియ విశాఖలో ఆదివారం నుంచి బుధవారం వరకూ, అనకాపల్లి జిల్లాలో సోమవారం నుంచి బుధవారం వరకూ సాగనుంది. ఆయా తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ ఓటు హక్కును అధికారులు వినియోగించుకొనేలా ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. పోస్టల్ ఓటింగ్ కేంద్రాల్లో అధికారులు తగిన సౌకర్యాలు కల్పించారు. ఎన్నికల విధుల్లో వున్న పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, వీడియోగ్రాఫర్స్, సర్వీస్ ఓటర్‌గా నమోదుకాబడిన వివిధ సైనిక దళాల సిబ్బంది, అత్యవసర సర్వీసు సేవల సిబ్బంది ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశాన్ని వినియోగించుకోనున్నారు. అధికారులు ముందే తెలియజేసిన ప్రకారం నిర్దేశించిన తేదీల్లో, ఫెసిలిటేషన్ సెంటర్‌కు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ పద్ధతి ద్వారా సర్వీసు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. 40 శాతం దాటిన మానసిక, శారీరక వైకల్యం కలిగిన ఓటర్లు, ఓటరు జాబితా ప్రకారం 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, ప్రస్తుతం కోవిడ్ బాధిత ఓటర్లు ఇంటివద్ద రిటర్నింగ్ అధికారి ఏర్పాటుచేసిన పోలింగ్ టీమ్ సహకారంతో ఓటు హక్కు వినియోగించుకోవాలి.

అనకాపల్లి నియోజకవర్గంలోని సర్వీస్, పోలింగ్ సిబ్బంది కోసం గవరపాలెం జివిఎంసి బాలుర ఉన్నత పాఠశాల, చోడవరం మిగతా 2లో..

ఘర్షణ అనంతరం పోలీసు వాహనం వద్ద సిఎం రమేష్

# సిఎం రమేష్ మరో వివాదం

- డిప్యూటీ సిఎం బూడి కుటుంబ వ్యవహారాల్లో జోక్యం
- అనుచరులతో తారువ వెళ్లడంతో ఇరు పార్టీల మధ్య గొడవ
- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

కొద్ది రోజుల కిందట జిల్లాలోని చోడవరంలో ఎపి స్టేట్ జిఎస్‌టి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారిపై అనకాపల్లి లోక్‌సభ బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ దురుసు ప్రవర్తనను మరువకముందే తాజాగా డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం తారువలో బూడి కుటుంబ సభ్యుల అంతర్గత వ్యవహారాల్లోకి దూరి రాజకీయంగా లబ్ధిపొందాలని చేసిన ప్రయ్నత్నాలు వివాదానికి దారితీశాయి. చివరకు వైసిపి, బిజెపి, టిడిపి కార్యకర్తల మధ్య కొట్లాటకు దారితీసే వరకు వెళ్లింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాలని చూసినా తారువ ఉద్రిక్త పరిస్థితులకు శనివారం వేదికైంది. (ప్రధాన వార్త మెయిన్‌లో..)

## పింఛన్ల కోసం లబ్ధిదారుల ఇక్కట్లు

▶ వార్త 8లో..

## ఉత్సాహంగా సాగిన బాలకృష్ణ రోడ్డుషో

▶ వార్త సెంటర్‌స్ప్రెడ్‌లో..

## గ్రావెల్ అక్రమ తవ్వకాలు ఆపాలని వినతి

▶ వార్త 8లో..

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగ్గునాయుడు

# సమస్యల పరిష్కారానికి కృషి

సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడు వార్త సెంటర్‌స్ప్రెడ్‌లో..

# ఎన్నికల సజావు నిర్వహణకు పటిష్ట చర్యలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ◆ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సుడిగాలి పర్యటన

ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న ముకేశ్ కుమార్ మీనా

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా జిల్లా అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా సమన్వయం వహించాలని, సమర్థవంతంగా విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం విశాఖపట్నం విచ్చేసిన ఆయన ముందుగా ఎయు ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. అక్కడ పరిస్థితిని గమనించారు. ఈ క్రమంలో న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్సులో జరిగిన ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎడిసి కెఎస్.విశ్వనాథన్, ఇతర అధికారులతో కలిసి సునిశితంగా పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల పనితీరుపై శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. పీవోలకు, ఏపీవోలకు ఇవిఎంల వినియోగంపై అందించిన శిక్షణ, నిర్వహించిన కార్యక్రమాలపై ఆరా తీశారు. పేర్లు, గుర్తులు ఏ విధంగా అప్ లోడ్ చేస్తున్నారో దగ్గరుండి పరిశీలించారు.

వీవీ ప్యాట్ల ద్వారా స్లిప్పులు వస్తున్న తీరును గమనించారు. పలు అంశాలపై ప్రశ్నలు సంధించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని చెప్పారు. ప్రతి అంశాన్నీ చాలా సునిశితంగా పరిశీలించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన అక్కడ కల్పించిన వసతులపై జిల్లా అధికారులను ఆరా తీశారు. ఉద్యోగులు మిగతా 2లో..

## మొదటి పేజీ తరువాయి..

## పోస్టల్ బ్యాలెట్‌కు సర్వం సిద్ధం

నియోజకవర్గానికి సంబంధించి చోడవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాడుగుల నియోజకవర్గానికి సంబంధించి మాడుగుల ఆర్‌సిఎం పాఠశాల, యలమంచిలి నియోజకవర్గానికి సంబంధించి యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం, నర్సీపట్నం నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు నర్సీపట్నంలోని అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.

**ఈ గుర్తింపు కార్డుల్లో ఒకటి తప్పనిసరి**

ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్టు ఆఫీసు జారీ చేసిన ఫొటోగ్రాఫ్‌తో వున్న పాస్ పుస్తకం, కార్మిక మంత్రిత్వ శాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, ఆర్‌జిఐ జారీచేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, ఫొటోగ్రాఫ్ వున్న పింఛన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు జారీచేసిన ఫొటోగ్రాఫ్‌తో వున్న గుర్తింపు కార్డు, ఎంపి, ఎమ్మెల్యే, ఎంఎల్‌సిలకు జారీచేసిన గుర్తింపు కార్డు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులో ఒకటి తప్పనిసరిగా తీసుకువెళ్లాలి.

**విశాఖలో ఎయు కేంద్రంగా ఫెసిలిటేషన్ కేంద్రాలు**

**విశాఖ కలెక్టరేట్ :** ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సౌలభ్యార్థం ఎయు తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 5వ తేదీన పిఒలకు, ఎపిఒలకు, 6వ తేదీన ఒపిఒలకు ఎయు తెలుగు మీడియం పాఠశాలలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులకు 5 నుంచి 8వ తేదీ వరకు ఎయు ఇంగ్లీషు మీడియం పాఠశాల మొదటి అంతస్తు భవనంలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తయిన ఉద్యోగులకు ఆదివారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, శిక్షణ తరగతులు కొనసాగుతున్న క్రమంలోనే వారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉద్యోగులను శిక్షణ శిబిరాల నుంచి ఫెసిలిటేషన్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వివరించారు. వారు ఆయా కేంద్రాల వద్ద ఎక్కడకు వెళ్లాలి ? ఎక్కడ ఓటు వేయాలి ? అనే అంశాలను తెలుపుతూ ఎయు పాఠశాల వద్ద ప్రత్యేకంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలకు చేరుకున్న ఉద్యోగులకు సహాయపడేందుకు, సమాచారం అందించేందుకు హెల్పర్లను కూడా నియమించామని చెప్పారు.

## ఎన్నికల సజావు నిర్వహణకు పటిష్ట చర్యలు

ఓటు వేసేందుకు అనువుగా ఎయు తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల గురించి ఏడీసీ కెఎస్.విశ్వనాథన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. అధికారులు, సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకోవటంలో ఈ సైన్ బోర్డులు దోహదపడతాయని, బాగా ఏర్పాటు చేశారని సిఇఒ ముకేశ్ కుమార్ మీనా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎయు ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు వెళ్లి పరిశీలించారు. ఉద్యోగులు ఓటు వేసుకునేందుకు అనువుగా పక్కా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిఇఒ జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లాలో చేపట్టిన చర్యల గురించి ఆయనకు వివరించారు.

**అనకాపల్లి :** స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఓటరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి కలెక్టరు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. వివిధ విభాగాల ద్వారా ఎన్నికల ప్రక్రియకు అనుసరిస్తున్న విధానాల గురించి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి ఆయనకు వివరించారు. వివిధ విభాగాల నోడల్ అధికారులను పరిచయం చేశారు.

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

Gr. & 1 Floor, Sri. Narayana Bhawan, Sai Baba Street, Dabagardens. Visakhapatnam-20

Notice under section 17 of Securitization Act R/w Provisions of the Debts recovery Act and Debts Recovery Tribunal (Procedure) Rules, 1993, As Amended from time to time

**Case No: S.A.NO. 481 OF 2023**

Smt. Ippili Chaitanya ... Applicant

Versus

State Bank of India, SME Branch, Rajahmundry:
Rep. by its Branch Manager & 4 Others ... Respondents

**To:**

**R-3:** M/s. V One Industries; Rep. by its Partner, Smt. Nara Ushasree, W/o. Nara Viswanath, H.No.3, Bharat Towers, 5th Lane, Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh 530016

**R-4:** Smt. Nara Ushasree, W/o. late Nara Viswanath, Flat No.802, 7th Floor, MVV Royal Palace. D No.10-1-8/43, Kailasametta, Waltair uplands. Visakhapatnam, Andhra Pradesh-530003

**R-5:** Smt. Nara Ushasree (Legal heir of late Nara Viswanath), W/o. late Nara Viswanath, Flat No.802, 7th Floor, MVV Royal Palace, D. No.10-1-8/43, Kailasametta, Waltair uplands, Visakhapatnam. Andhra Pradesh 530003

**NOTICE TO RESPONDENT NO. 3 TO 5 BY WAY OF PAPER PUBLICATION**

1. Whereas the applicant has filed the above application under Section 17 of SARFAESI Act, 2002, You are hereby summoned to appear and file your Reply before the Hon'ble Tribunal on 13.05.2024 at 10:30 am.
2. A copy of the application and annexure are to be collected on your appearance before the Hon'ble Tribunal.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence

**Given under my hard and seal of this Tribunal on this the 2nd day of may, 2024**

**Signature of Authorized Officer**

## బిజెపిని ఓడించండి

**ప్రజాశక్తి - మాధవధార :** ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు వి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఆయన విశాఖలో శనివారం పర్యటించారు. సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఈశ్వరయ్యకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బిజెపి అడ్డుపడుతోందన్నారు. జాతీయస్థాయిలో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వైసిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరావు, కెవిఎస్.నాయుడు పాల్గొన్నారు.

ఈశ్వరయ్యను సత్కరిస్తున్న నాయకులు

## వైసిపి ఎన్నికల పరిశీలకునిగా కొండా రాజీవ్

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైసిపి ఎన్నికల డిప్యూటీ పరిశీలకునిగా కొండా రాజీవ్ గాంధీ నియమితులయ్యారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉంటే తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డికి కొండా రాజీవ్ ధన్యవాదాలు తెలియజేశారు. రాజీవ్ ఇప్పటికే గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు.

## మన పోరాటం ఆడియో విడుదల

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** తెలుగు శక్తి ఆధ్వర్యాన 'మన పోరాటం' ఆడియో విడుదల కార్యక్రమం శనివారం దొండపర్తిలోని జనసేన దక్షిణ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో సాగింది. ఈ సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ మాట్లాడుతూ తాను ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయన్నారు. మరోవైపు విశాఖను రాజధానిగా చేస్తానని చెబుతూ ఉత్తరాంధ్రను జగన్ దోచుకున్నారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కళ్ళకు కట్టేలా 'మన పోరాటం' ఆడియో సిడిని రూపొందించామని అన్నారు. కూటమి జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనపై తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ చేస్తున్న నిరంతర పోరాటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జి.వీరారావు పాల్గొన్నారు.

## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011) (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Ganesh Kumar Vasupalli son of Late V.Ramana,aged 60 (Sixty) years, resident of D No. 38-35-7, Ranaprathap Nagar, Marripalem, Visakhapatnam-530018..**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RAITHU CONGRESS PARTY (YSRCP)**

**(Independent candidates should write "Independent: here)**

Name of Election : **GENERAL ELECTIONS HOM/APLA-2024**

Name of Constituency : **VISAKHAPATNAM SOUTH CONSTITUENCY (22)**

**I, Ganesh Kumar Vasupalli ,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| S. NO | Pending criminal cases | | | Details about case of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No and status of case | Section (s) of acts concerned and description of offence(s) | Name of court & date (s) of order (s) | Description of offence (s)& punishment imposed |
| 1 | Not Applicable | 1.Cr.No.364/2019 pending with Air Port Zone Police Station, Kancharapalem, Visakhapatnam | Under Section 353, 341, R/w 34 of IPC as A-9 Dharna at NAD kotha road visakhapatnam | Not Applicable | Not Applicable |
| 2 | before the Honourable High Court of Andhra Pradesh Amaravathi | Clr Appeal 635/2023. | Under Section 324 of IPC Causing hurt with a weapon | Additional Metropolitan Sessions Judge at Visakhapatnam dated 11-08-2023 | In S.C 92/2019 the Honourable Additional Metropolitan Sessions Judge at Visakhapatnam convicted the accused for rigorous imprisonment for a period of six months and amount fine of Rs.5000/- the same was suspended by the Honourable High Court until disposal of Crl. Appeal No.635/2023. |
| 3 | before the Honourable Special Court for MPs and MLAs held at Vijayawada. | 3.C.C.No. 8/2022 | 171 H, 341, 188 R / W 34 IPC Violation of model code of conduct | Not Applicable | Not Applicable |
| 4 | before the Honourable Special Court for MPs and MLAs at Vijayawada. | C.C 10/2022 | 171 H, 188 IPC Violation of model code of conduct | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- (Ganesh Kumar Vasupalli)**

**VISAKHAPATNAM SOUTH CONSTITUENCY (22)**

## అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా

**ప్రజాశక్తి-పెందుర్తి :** ఈ ఎన్నికల్లో ఒక సారి అవకాశమిస్తే అభివృద్ధి చేసిచూపిస్తానని పెందుర్తి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గుంటూరు వెంకట నరసింహమూర్తి చెప్పారు. జివిఎంసి 96వ వార్డులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి సమస్యా తనకు తెలుసని, వాటిని అంచెలంచెలుగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జబర్దస్త్ కమెడియన్ బుల్లెట్ భాస్కర్ మాట్లాడుతూ, మంచి వ్యక్తులు అసెంబ్లీకి వెళ్తే మన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెంకటనరసింహమూర్తి సతీమణి భారతి పాల్గొన్నారు.

# ఎసిఎ 71వ వార్షిక సమావేశం

**ప్రజాశక్తి- పిఎం పాలెం :** స్థానికంగా ఉన్న ఓ హోటల్‌లో ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 71వ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి సమర్పించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను, ట్రెజరర్ ఎవి.చలం నివేదించిన ఆడిటెడ్ అకౌంట్స్, బడ్జెట్ రిపోర్ట్‌ను సభ్యులు ఆమోదించారు. తర్వాత ఏసీఏకు సంబంధించిన క్రికెట్, స్టాడింగ్ కమిటీలను నియమించారు. అనంతరం గవర్నింగ్ కౌన్సిల్ ఇద్దరి ప్రతినిధుల ఫలితాలను ఎన్నికల అధికారి రమాకాంత్ రెడ్డి వెల్లడించారు. వార్షిక సర్వసభ్య సమావేశం అనంతరం ఏసీఏ మాజీ సీఈవో డాక్టర్ ఎంవి.శివారెడ్డిని సన్మానించారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షులు పి.రోహిత్‌రెడ్డితో పాటు ఏసీఏ ఫుల్ మెంబర్లు, అపెక్స్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎసిఎ ప్రతినిధులు

## పాలక, ప్రతిపక్షాలను నిలేయండి

**ప్రజాశక్తి -తగరపువలస :** ఓట్ల కోసం వచ్చే పాలక వైసిపి, ప్రతిపక్ష టిడిపిలను ప్రజా సమస్యలపై నిలదీయాలని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వల్లూరి రాజబాబు, నాగేంద్ర ప్రజలకు పిలుపు నిచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏప్రిల్ 14న ప్రారంభమైన "జన చైతన్య యాత్ర" శనివారం విశాఖ జిల్లా తగరపువలస చేరుకుంది. స్థానిక జంక్షన్‌లో వారు మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా మతం ముసుగులో దేశ సంపదను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు దోచి పెడుతున్నాయని విమర్శించారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు నెల బాలుడు, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు కుంచె అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు

## సెల్ టవర్ నిలుపుదల చేయాలని ఆందోళన

**ప్రజాశక్తి-పెందుర్తి :** జివిఎంసి 97వ వార్డు పరిధి శ్రమశక్తినగర్‌లో సెల్ టవర్ పనులు నిలుపుదల చెయ్యాలని శనివారం కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత మాట్లాడుతూ, ఎన్నికల హడావిడిలో సెల్ టవర్ నిర్మించడం సమంజసం కాదన్నారు. శ్రమశక్తినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోన మంగయ్యనాయుడు మాట్లాడుతూ, ఐక్యంగా పోరాడి సెల్ టవర్ నిర్మాణ పనులు నిలుపుదలచేద్దామన్నారు.

## బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ

**ప్రజాశక్తి -ఆనందపురం :** ఆనందపురంలోని వైసిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులు మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం ఆధ్వర్యాన శిక్షణ ఇచ్చారు. ఎన్నికల్లో ఎలా పని చేయాలన్న దానిపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## 'కాపులకు అధిక సీట్లు'

**ప్రజాశక్తి -మధురవాడ :** కాపునాడు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసిన విధంగా కాపులకు 31 అసెంబ్లీ, 5 ఎంపీ సీట్లును వైసిపి కేటాయించిందని జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు తోటరాజీవ్ తెలిపారు. క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న కల్యాణ మండపంలో కాపు సంఘ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ, కాపులు వైసిపి గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్, లంక మోహన్‌రావు, మారుతీప్రసాద్, లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో గంటా ప్రచారం

ప్రజాశక్తి- యంత్రాంగం

**పద్మనాభం :** మండలంలోని షేరికాండం, రెడ్డిపల్లి, పొట్నూరు, మద్ది గ్రామాల్లో భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంట శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కె.దామోదరరావు, ఎం.నందీశ్వరరావు, కె.నగేష్‌కుమార్, కెవి.సత్యనారాయణ పాల్గొన్నారు.

### 'ఉపాధి' కూలీలకు ఫలహారం

**ఆనందపురం :** ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ పరిధిలో శనివారం ఉపాధి హామీ కూలీలకు కూటమి భీమిలి అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ పలహారం అందించారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును, ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్ది శేఖర్, పాలవలస అప్పలనారాయణ, నిమ్మల అప్పలరాజు, లోడగల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు ప్రాధాన్యం

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** తమ పాఠశాలలో నైతిక విలువలు, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్థానిక బ్యాంక్ కాలనీ, కెవి భూములు వద్ద ఉన్న ప్రకృతి స్కూల్ కరస్పాండెంట్ వి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఆర్‌వి.రామకృష్ణ తెలిపారు. శనివారం వారిని కలిసిన ప్రజాశక్తితో వారు మాట్లాడుతూ, స్కూల్ స్థాపించిన నుంచి ఇప్పటి వరకూ టెన్త్ పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యం, అంకిత భావం గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. వారి కృషి ఫలితంగానే టెన్త్ ఇంగ్లీష్ మీడియంలో 47 మంది పరీక్షలు రాయగా 44 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 38 మంది మొదటి శ్రేణిలో, నలుగురు ద్వితీయ శ్రేణిలో, ఇద్దరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు వివరించారు. జి.ఆషారాణి 585 మార్కులు, పి.దీపక్‌వాసు 560, ఎ.జతిన్‌చక్రి 559, ఎం.లోకేష్ 553 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.

ప్రకృతి స్కూల్ పదో తరగతి విద్యార్థులు

**FORMAT C-1**

(For candidate to publish in Newspapers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgement dated 25th September , 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 535 of 2011 (Public Interest Foundation 7 Ors. Vs. Union of India and Anr.)

Name and address of candidate : **KANNAPARAJU KAMMILA, D.No.50-119-3/3/14, FLAT No. 402, 3rd Floor, Balaji Dolphin Enclave, SEETHAMMADHARA, VISAKHAPATNAM – 530013**

Name of the political party : **YUVAJANA SRAMIKA RYTHUCONGRESS PARTY (YSRCP).**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

*Name of the Constituency : **23-VISAKHAPATNAM NORTH CONSTITUENCY.**

I,**KANNAPARAJUKAMMILA** candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name Court & date(s) of order(s) | Description of offence (s) & Punishment imposed |
| 1 | Not Appli cable | FIR NO. 83/2023 OF II TOWN P.S, VISAKHA PATNAM Pending investi gation | U/s 354,323,509,341, 326(A),326(B), 506 r/w 147,120b r/w 34 IPC, 156(3) Cr PCon 21.04.23 at 10.00 Hrs. at women's College, South Jail Road, Visakhapatnam all the accused present, raised slogans and misbehaved with the complainant and others abused in vulgar language with an intention to outrage their modesty and pushed and cot hold her tuft and removed her chunny and threatened her to kill.K K RAJU shown as A-2 | Not Applicable | Not Applicable |
| 2 | ACMM, VISAKHA PATNAM | CC NO. 2412/2019 (FIR No. 191/2019 OF IVTH TOWN P.S) Summons | U/s 188,171,341 IPC,34PA-1861. On 11.04.2019 at 18.00 hrs at Main Gate, GVMC Primary Sc hool, Railway New Colony, Polling Stations shouting heavily slogns against elections and restrained voters. K K RAJU shown as A-2. | Not Applicable | Not Applicable |
| 3 | Not Appli cable | FIR NO. 649/2018, Of AIR PORT P.S, VISAKHA PATNAM Pending Investigation | U/s 341,427 r/w 34 IPC On 25.10.2018 at 14.50 hrs at airport Junction on NH-16 Road blocked and restrained the moving vehicles and also Team Indis Players Bus . K K RAJU shown as A-1. | Not Applicable | Not Applicable |

**sd/- KANNAPARAJU KAMMILA,**
**23-VISAKHAPATNAM NORTH CONSTITUENCY.**

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
ఆదివారం
5 మే 2024

## కలం మాట

# ఓటు విలువ తెలుసుకో..!

ఓటు విలువ తెలుసుకో ఓయి భారతీయుడా
ఓటంటే ఆట కాదు ఆంధ్రావని పౌరుడా
ఓటు వేసి గెలిపించేదెవ్వరినైనా
ఓటమి పాలవుతున్నది ప్రజా జీవన

ఓటంటే బిర్యానీ పాకెట్టు కాదు
ఓటంటే బీరు బాటిలెత్తడమూ కాదు
ఓటంటే ఐదొందల నోటసలే కాదు
ఓటంటే మనసు నందు మథనం జరగాలి
ఓటంటే గుండె నుంచి బయటకు రావాలి
!! ఓటు విలువ!!

ఓటంటే గోటి మీద చుక్కబొట్టు కాదు
ఓటంటే గుర్తు మీద గుచ్చడమూ కాదు

ఓటంటే మిషను మీట నొక్కడమూ కాదు
ఓటంటే దేశమాత భవితను చాటాలి
ఓటంటే సంస్కరణకు సాయం కావాలి
!!ఓటు విలువ!!

ఓటంటే పోలింగుకు తరలించుట కాదు
ఓటంటే పోలమాంబ ఉత్సవమూ కాదు
ఓటంటే ఫోజులిచ్చు బేనర్లు కాదు
ఓటంటే మానవతకు పట్టం కట్టాలి
ఓటంటే మచ్చ లేని మనిషిని తాకాలి.!!
ఓటు విలువ!!

- సిహెచ్ చిన సూర్యనారాయణ (చిన్న సూరి),
మొబైల్ : 94416 62716

# ఓటింగ్‌పై విసిసి అవగాహన

**• నేటి నుంచి అన్ని జోన్లలో ర్యాలీలు, చైతన్య సదస్సులు**

పోస్టరు విడుదల చేస్తున్న విసిసి ప్రతినిధులు

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:** ఎన్నికలు, ఓటింగ్‌పై ప్రజల్లో అవగాహనకు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (విసిసి) ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసిసి కన్వీనర్ సుశీల మాట్లాడుతూ, ఎన్నికలపై బాలల్లో అవగాహన పెంచి, వారి ద్వారా తల్లిదండ్రులు, పెద్దల్లో విలువలకు కట్టుబడి నిజాయితీగా ఓటు వినియోగించుకోవాలని అభ్యర్థించేందుకు జిల్లాలో అన్ని జోన్లలో విసిసి ఆధ్వర్యాన ఆదివారం నుంచి ర్యాలీలు, చైతన్య సదస్సులు నిర్వహిస్తామన్నారు.

బాలల సంక్షేమానికి కృషి చేస్తూ, అవినీతి, అక్రమాల మచ్చలేని నిజాయితీ గల నాయకులకు ఓటేసి ఎన్నుకునేలా అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర, దేశ శ్రేయస్సుతో పాటు, మత సామరస్యం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన వారిని, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చేసే వారిని ఎన్నుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సతీష్, కృష్ణారావు, నీలవేణి, కృష్ణవేణి, సత్యవతి, అలేఖ్య సరోజిని, గణేష్, మణి, అప్పలకొండ, కరుణ, యామిని, కాత్యాయిని, కుసుమ, పావని, దివ్య, అరుణ్యశ్రీ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన బాలకృష్ణ రోడ్డుషో

కొత్తకోట రోడ్డుషోలో మాట్లాడుతున్న సినీ హీరో బాలకృష్ణ, హాజరైన కూటమి పార్టీ శ్రేణులు, అభిమానులు

**ప్రజాశక్తి -కొత్తకోట :** స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో చేపట్టిన ప్రముఖ టాలీవుడ్ సినీహీరో, హిందూపురం టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రచారసభ, రోడ్‌షోకు కూటమి శ్రేణులు, అభిమానులు పోటెత్తారు. రావికమతం మండలం కొత్తకోటలో శనివారం రాత్రి నిర్వహించిన రోడ్డుషోలో బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తూ, అథోగతి పాల్జేసిన రోజులు సీఎం జగన్‌రెడ్డికి, వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోడీఉండాలని, రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ మంచిపాలన అందజేస్తారన్నారు. తెలుగు ప్రజల ఆత్మాభిమానం, పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న సంకల్పంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, తర్వాత రోజుల్లో అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగాను, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహా నటుడు ఎన్‌టిఆర్ పేదల కోసం ఎన్నో వినూత్న సంక్షేమ పథకాలను అమలుచేస్తే, ఆయన ఆశయాల అమలు కోసం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం అవినీతి, అక్రమాల మయమైన వైసిపిని కూకటివేళ్లతో కూలదోయాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రజల సాయం కావాలని అభ్యర్థించారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న సిఎం రమేష్, చోడవరం ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజుకు ఓటేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి పార్టీల అభ్యర్థులతోపాటు టిడిపి నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు మండల పార్టీ అధ్యక్షులు కొండ నాయుడు, మాజీ సర్పంచ్ కోట నీలవేణి గోవిందరావు, ఉగ్గిన శ్రీను, కోట సత్తి బాబు పాల్గొన్నారు.

అంతకుముందు అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ దిమిలి జంక్షన్‌లో స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో చేపట్టిన ప్రచార సభ జరిగింది. రాష్ట్రాన్ని అథోగతి పాల్జేసిన దుష్ట చతుష్టయం జగన్, బొత్స, సుబ్బారెడ్డి, సాయిరెడ్డిలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఎలమంచిలిఎమ్మెల్యే కన్నబాబురాజు ఉన్నారని, మైనింగ్, భూకబ్జాలు, దౌర్జన్యాలలో ఆరితేరిన యలమంచిలి ప్రస్తుత ఎమ్మెల్యే కన్నబాబురాజును చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి నుంచి జాతీయ రహదారి మీదుగా యలమంచిలి మున్సిపాల్టీ వరకూ సాగిన రోడ్‌షోలో టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు, జనసేన యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ ఉన్నారు.

# వైసిపి అభ్యర్థి అదీప్‌రాజ్ ప్రచారం

**• పరవాడలో బిజెపి నాయకుడు వైసిపిలో చేరిక**



ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సమక్షంలో వైసిపిలో చేరిన బిజెపి నేత సూరిబాబు

**ప్రజాశక్తి- సబ్బవరం :** పెందుర్తి వైసీపీ అభ్యర్థి అన్నం రెడ్డి అదీప్ రాజ్, ఆయన సతీమణి శిరీష శనివారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదీప్ రాజ్ ఆరిపాక, నారపాడు పంచాయతీలో ప్రచారం చేపట్టగా, శిరీష సబ్బవరం మేజర్ పంచాయతీ గొర్లివానిపాలెం, గంగిరెడ్ల కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గొర్లె అచ్చంనాయుడు, బోకం రామునాయుడు, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, మల్ల కోటేశ్వరరావు, మామిడి కొండాజీ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**బిజెపి నుండి వైసిపిలో చేరిన గండి సూరిబాబు**

**పరవాడ :** మండలంలోని పి.బోనంగి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గండి సూరిబాబు శనివారం వైసిపిలో చేరారు. ఆయనకు పెందుర్తి వైపిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నం రెడ్డి అదీప్‌రాజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మునుగుండ సంజీవరావు, కప్పరాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా!

భెల్ గేటు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడు

**ప్రజాశక్తి -గాజువాక :** నియోజకవర్గంలో విశాఖ డెయిరీ, అదానీ గంగవరం పోర్టు కాలుష్య సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఇండియా ఫోరం బలపరిచిన గాజువాక సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు అన్నారు. శనివారం నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం, చినగంట్యాడ, చైతన్యనగర్, బిహెచ్‌పివి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం ప్రాంతాల్లో విశాఖ డెయిరీ కాలుష్యంతో జనం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. గంగవరం పోర్టు కాలుష్యంతో జగ్గుసెంటర్, చినగంట్యాడ ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటితో పాటు గాజువాకలో ట్రాఫిక్, ఫ్లైఓవర్ నిర్మాణం, అర్హులకు ఇంటిస్థలాలు, ఇల్లు, పెండింగ్‌లో ఉన్న హౌస్ కమిటీ సమస్య పరిష్కారానికి ఇప్పటికే పోరాడుతున్న సిపిఎం తరుపున వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గాజువాక సమస్యలపై చట్టసభల్లో వాణిని వినిపించేందుకు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, జి మణి, వై.సత్యవతి, శ్రీలక్ష్మి, దాసరి అప్పారావు, ఎ.లోకేష్, డి రమణ, ఎన్ రాజేంద్రప్రసాద్, పరశురాం, రమణ రావు, కాంగ్రెస్ నాయకులు యురుకూటి బాబూరావు, వెంకటరమణ, సిపిఐ కార్పొరేటర్ ఎజె.స్టాలిన్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# 32వ వార్డులో వాసుపల్లి ప్రచారం

గడపగడపలో ఎన్నికల ప్రచారంలో వాసుపల్లి

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:** జివిఎంసి 32వ వార్డు అల్లిపురం నేరళ్ల కోనేరు నుంచి చెరువుగట్టు, ఏడుగుళ్ళు, ఎల్లపువారి తోట, చలువతోట, రెల్లివీధి ప్రాంతాలలో శనివారం వైసిపి దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ గడపగడపకూ వెళ్లి విస్తృతం ప్రచారం నిర్వహించారు. వైసిపి నగర అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్‌వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూధనరావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న వాసుపల్లికి స్థానికులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేగా దక్షిణ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షుడు మూలే రామిరెడ్డి, నాయకులు సురపతి అప్పన్న, కొట్నాల రమేష్, యూత్ ప్రెసిడెంట్ కోటి బంగారమ్మ, దేవా, బాబుల శ్రీను, గరికిన ఎల్లాజీ, భానుమూర్తి, కొణతాల కృష్ణవేణి, యలమశెట్టి లక్ష్మి, భవాని, కుమారి, వై.గోవింద్, పి రాజారెడ్డి అధిక సంఖ్యలో వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్

**ప్రజాశక్తి -చోడవరం :** చోడవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జగతా శ్రీనివాసరావు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు శనివారం మండలంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి, వైసిపి, జనసేనలకు ఓటు వేస్తే అది బిజెపికే చెందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పలు ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తే బిజెపి వాటిని కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తుందని విమర్శించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వి నాయుడు, సాంబశివరావు, ఈ చిరంజీవి కాంగ్రెస్ నాయకులు ఎస్ నూకరాజు పాల్గొన్నారు.

**మునగపాక :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హెూదా పైనే ఉంటుందని ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తనకాల అనంతరావు అన్నారు. మండలంలోని మడకపాలెం, నరేంద్రపురం, చెర్లోపాలెం గ్రామాలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కాంగ్రెస్ నాయకులు పోలవరశెట్టి ఆదిమూర్తి, ఎల్లపు రాము, భీశెట్టి మోహన్, ఏ మణికంత, బి పెంటారావు, కాండ్రేగుల సంజీవ్, మిడతన లక్ష్మి, నేమాల లత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి- భీమునిపట్నం :** ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి అడ్డాల వెంకటవర్మ రాజు శనివారం నాలుగో వార్డు కాపులుప్పాడ, పరదేశిపాలెం, కొమ్మాది, ఆనందపురం మండలం బోయిపాలెం తది తర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాదం మహేష్ పాల్గొన్నారు

**వర్మరాజు సతీమణి స్వప్న ప్రచారం**

భీమిలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వర్మరాజు సతీమణి స్వప్న, వారి కుటుంబసభ్యులు శనివారం మూడో వార్డు గాడువీధి, అప్పికొండ వీధి, నల్లివీధి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యేగా వర్మరాజును, ఎంపీగా సత్యారెడ్డిని గెలిపించాలని కోరారు.

ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న వర్మరాజు, ఆయన సతీమణి స్వప్న

# కూటమి విజయానికి ఆశీర్వదించండి

**దక్షిణ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ**

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** ప్రస్తుత ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఆశీర్వచనాలు అందించాలని దక్షిణ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ అభ్యర్థించారు. శనివారం 41వ వార్డు జ్ఞానాపురం పునీత పేతురు దేవాలయం ఫాదర్ జాన్ ప్రకాష్, క్రైస్తవ సేవకులతో ఆత్మీయ కలయికలో మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి రాగానే క్రైస్తవ పెద్దలు కోరిన విధంగా స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు దేవాలయం పునర్నిర్మాణంలో భాగస్వాములౌతామని హామీనిచ్చారు.

దక్షిణ ఎమ్మెల్యేగా తనను గాజుగ్లాస్ గుర్తుపైనా, విశాఖ టిడిపి ఎంపీగా శ్రీభరత్‌ను సైకిలు గుర్తుపై ఓటేసి గెలిపించాలని క్రైస్తవ సోదరులను కోరారు.కార్యక్రమంలో పునీత పేతురు దేవాలయం విచారణ గురువులు ఫాదర్ జాన్ ప్రకాష్, పిపిసి ప్రెసిడెంట్ ముసురు రాజేష్, టిడిపి వార్డు అధ్యక్షుడు ఐతు మధు, ఐత రవి, జనసేన వార్డు అధ్యక్షుడు ఆంథోని శేఖర్, బిజెపి వార్డు అధ్యక్షుడు వంకా సంజీవిరావు, ఉప్పిలి రాజు, సానబాని ఫ్రాన్సిస్, కొర్లాపు కమల్, పంచదార్ల సన్నీ కూటమి పార్టీలు శ్రేణులు పాల్గొన్నారు.

ఫాదర్ జాన్ ప్రకాష్ ఆశీస్సులు అందుకుంటున్న వంశీకృష్ణ

# సమస్యల పరిష్కారంలో ముందుంటా : ఆడారి

**ప్రజాశక్తి- గోపాలపట్నం :** శెట్టిబలిజిల సమస్యల పరిష్కారంలో ముందుంటానని వైసిపి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం శెట్టి బలిజల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని కులాలను సమాన దృష్టితో చూస్తుందన్నారు.శెట్టిబలిజలు వైసిపికి మద్దతు పలకడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వపెద్దల సహకారం, సొంతనిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేశామని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా పలువురు వైసిపిలో చేరగా, వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి ఎన్నికల పరిశీలకులు ఎస్ఎ రెహమాన్, పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

**91వ వార్డులో విస్తృత ప్రచారం**

వైసిపి అభ్యర్థులు ఆడారి ఆనందకుమార్, బొత్స ఝాన్సీల విజయాన్ని కాంక్షిస్తూ 91వ వార్డు లక్ష్మీనగర్‌లో సీనియర్ నేత బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, నమ్మి శ్రీను పాల్గొన్నారు.

శెట్టి బలిజల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్ కుమార్

## పశువుల పాక, వరి కుప్పలు దగ్ధం

**ప్రజాశక్తి-కె.కోటపాడు :** మండలంలోని కింతాడ శివారు రామచంద్రపురం గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించి పశువుల పాక, రెండు వరి కుప్పలు దగ్ధమయ్యాయి. గ్రామంలో ఇటీవల యూకలిప్టస్ తోటను తొలగించి అక్కడ రాలిన ఆకులకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న బండారు అప్పలనాయుడు పశువులపాకకు నిప్పురవ్వలు అంటుకున్నాయి. దీంతో పాకతో పాటు అక్కడ ఉన్న రెండు వరికుప్పలు, మూడు మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. సబ్బవరం అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది.

## 8 లీటర్ల నాటుసారా స్వాధీనం

**ప్రజాశక్తి-బుచ్చయ్యపేట :** మండలంలోని ఆర్.చినభీమవరం గ్రామంలో నాటు సారా అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంతో బుచ్చయ్యపేట ఎస్సై డి.ఈశ్వరరావు సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. నాటు సారా అమ్ముతున్న గ్రామానికి చెందిన గొంతిన నాగేశ్వరరావును అరెస్టు చేసి ఎనిమిది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

# జనసేన అభ్యర్థి పంచకర్ల ప్రచారం

ఉపాధి హామీ కూలీలను కలిసిన కూటమి నాయకులు

**ప్రజాశక్తి-సబ్బవరం**

మండలంలోని సబ్బవరం సాయి నగర్ కాలనీలో జనసేన జిల్లా సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు, గొర్లివానిపాలెంలో గండి దేముడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో పెందుర్తి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు పాల్గొని ప్రసంగించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూలమి నాయకులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కొటాన అప్పారావు, బుచ్చిరాజు, దొడ్డి సూర్య ప్రకాష్, కోరాడ శ్రీను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**పరవాడ :** పరవాడ ఊర చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను జనసేన పరవాడ మండలం ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పైన జగన్నాథరావు, పరావాడ సర్పంచి సిరిపురం అప్పలనాయుడు శనివారం కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వియ్యపు చిన్నా, మోటూరు సన్యాసినాయుడు, బొద్దపు శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ

## వైసిపి అభ్యర్థి ధర్మశ్రీ విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి -చోడవరం :** చోడవరం వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ శనివారం చోడవరం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తిమ్మన్నపాలెం, కన్నంపాలెం చాకిపల్లి, రామజోగుపాలెం, జన్నవరం, కొత్తూరు జన్నవరం, బేన్నవోలు అంకుపాలెం, శ్రీరామపట్నం, గాంధీగ్రామం, నరసయ్య పేట, లక్ష్మీపురం, దామునాపల్లి, ఖండేపల్లి, జికె.పురం, గవరవరం తదితర గ్రామాల్లో పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల సంఘం అధ్యక్షులు, పాల్గొన్నారు.

## ఘనంగా దిలీప్ కుమార్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-అనకాపల్లి**

రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎంపిపి గొర్లి సూరిబాబు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలక రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, వైయస్సార్ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ లక్ష్మీ నరసింహరావు, సత్యనారాయణ సూర్యనారాయణ దేవస్థానం చైర్మన్ కేఎం నాయుడు, ఉగ్గిన అప్పారావు, జడ్పి కోఆప్షన్ సభ్యులు జోసెఫ్, తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, బుదిరెడ్డి దేముడుబాబు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోమ్ పోలింగ్ ప్రారంభం

**ప్రజాశక్తి-మునగపాక :** మండల కేంద్రం మునగపాకలో హోమ్ పోలింగ్ ప్రక్రియ సెక్టోరియల్ ఆఫీసర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం మొదలైంది. పోలింగ్ స్టేషన్ (125) పరిధిలో గల నడవలేని పరిస్థితుల్లో ఉన్న ఆడారి ఈశ్వరరావు అనే వ్యక్తితో అతని ఇంటిలోనే ఓటు వేయించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 34 మంది హెూమ్ పోలింగ్ వినియోగించుకోనున్నారని, ఈ ప్రక్రియ మే 8వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. పూర్తిగా నడవలేని పరిస్థితుల్లో ఉన్నవారికి, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మాత్రమే ఈ అవకాశాన్ని ఎలక్షన్ కమిషన్ కల్పిస్తుందని తెలిపారు.


**FORMAT C-1**

(For candidate to publish in Newspapers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name and address of candidate : **ILLA RAMA GANGADHARA RAO,** S/o.(late) Subbarao, R/o. D.No.1-3-45,Gandhinagar, Anakapalle, Anakapalle District-531001.

Name of political party : **INDIAN NATIONAL CONGRESS (INC)**

*(Independent candidates shouldwrite "Independent" here)*

Name of Election : **General Elections HOM/APLA-2024**

Name of Constituency : **30 - ANAKAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **Illa Rama Gangadhara Rao,**(nameofcandidate), acandidate for the above mentionedelection, declare for publicinformationthe following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases:**

| Sl. No. | Name of Court | Case No. And Dated | Status of Cases (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not Appli cable | Cr No. 181/ 2016 pending with Anakapalle Town Police Station | Under section 452, 354B, 509, 324, 427, 323 r/w 34 of IPC | For alleged offences received 41A notice by SHO, Anakapalle Town P.S. in an implication by ChallapalliManasa Devi and others, for supporting one poor widow woman namely Chavitina Ramanamma from illegal eviction from her house by aforesaid trespassers/ complainant in year 2016. |
| 2. | Not Appli cable | Cr No. 255/ 2023 pending with Anakapalle Town Police Station | Under section 324, 323 r/w 34 of IPC | For alleged offences which is pending investigation as per the information given by SHO of Anakapalle Town Police Station and same is disclosed as an abundant caution |

**(B) Details about cases of conviction for criminal offences.**

| Sl No | Name of Court & date(s)of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concern edinplace of name of constituency.*

**sd/- ILLA RAMA GANGADHARA RAO,**
**30 - ANAKAPALLE ASSEMBLY CONSTITUENCY**



**FORMAT C-1**

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536/2011 (Public Interest Foundation & Ors. Vs Union of India and Anr.)

**Name and address of Candidate : RAMESH NAIDU PETCHETTI,** D.No.1-189, Pydiwada Agraharam, Asakapalle, Sabbavaram Mandal, **Anakapalle-531001, Andhra Pradesh**

**Name of the Political Party : NAVRANG CONGRESS PARTY**

**Name of the Election: GENERAL ASSEMBLY ELECTIONS**

**Name of the Constituency : 31 - PENDURTHI ASSEMBLY**

I, **Mr. Ramesh Naidu Petchetti** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

| | | | |
|---|---|---|---|
| (a) | FIR No. with name and address of Police Station concerned | FIR No: 141/2021, Sabbavaram Police Station, | FIR No: 451/2019, the Sub-Inspector of Sabbavaram Police Station, |
| (b) | Case No. with Name of the Court | CC-613/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli. | CC 1054/2022, II Additional Civil Judge cum XII Additional Metropolitan Megistrate Anakapalli. |
| (c) | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section ..... of IPC, etc.) | U/S 294, 323 R/W 34 of IPC | U/S 324, 511, 427, 506, 294 R/W 34 of IPC |
| (d) | Brief description of offence | 1. Sings, recites of utters any obscene song, ballad or words in or near any public place. 2. Voluntarily causes hurt. | 1) Voluntarily causing hurt by dangerious weapons. 2) Punishment for attempting to commit offences punishable with imprisonment for life or other imprisonment. 3) Whoever commits mischief and thereby causes loss or damages to the amount of Rs. 50 or upwards. 4) Criminal intimidation 5) Sings, recites or utters obscene song, ballad or words in or near any public place. |
| (e) | Whether charges have been framed (mention YES or NO) | YES | YES |
| (f) | If answer against (e) above is YES, then give the date on which charges were framed | Charges framed under section 294, 323, read with Section 34 of IPC | Charges framed under section 324, 511, 427, 506, 294, read with Section 34 of IPC |
| (g) | Whether any Appeal/ Application for revision has been filed against the proceedings. (Mention YES or NO) | No | No |

(6) Cases of conviction

(i) I declare that I have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE.

**RAMESH NAIDU PETCHETTI**

**FORMAT C-1**
(For candidate to publish in Newspapers, TV)
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 535 of 2011 (Public Interest Foundation 7 Ors. Vs. Union of India and Anr.)

Name and address of candidate : **LAKKARAJU RAMA RAO,** D-NO 30-55-12, APPIKONDA RH COLONY, VADLAPUDI POST, GAJUW AKA, VISAKHAPATNAM-530046.

Name of the political party : **INDIAN NATIONAL CONGRESS**

*(Independent candidates shouldwrite "Independent" here)*

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTIONS - 2024**

Name of the Constituency : **23-VISAKHAPATNAM NORTH ASSEMBLY CONSTITUENCY**

I **LAKKARAJU RAMA RAO**, a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal Antecedents:

| | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| **Sl. No.** | **Name of Court** | **Case No. and status of case** | **Section(s) of Acts concerned and brief description of offence(s)** | **Name Court & date(s) of order(s)** | **Description of offence (s) & Punishment imposed** |
| 1 | Not Applicable | FIR NO 27/2024,S.V.U Campus PS Tirupathi District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 2 | Not Applicable | FIR NO 57/2024, Vedayapalem PS Sri Potti Sriramulu Nellore District. | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 3 | Not Applicable | FIR NO 79/2024, Kadapa 1 Town PS YSR District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 4 | Not Applicable | FIR NO 16/2024, Sattenapalli Town PS Palnadu District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 5 | Not Applicable | FIR NO 55/2024, Srikakulam Rural PS Srikakulam District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 6 | Not Applicable | FIR NO 95/2024, Gajuwaka, Visakhapatnam District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 7 | Not Applicable | FIR NO 104/2024, 1 Town PS Vizianagaram District. | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 8 | Rajajmundry 6th Additional Judical 1st Class Megistrate | FIR NO 25/2018, CS No. 25/2018 Rajahmundry 2 Town PS Rajamahendra varam Urban | 173 (2) CRPC, 5 R/W 7 of the (Cessation of Liabilities) 2017, The Candidates name has been shown as A5 in the above case in which the main accused i.e. A1 to A4 had allegedly committed the offence which is punishable under the afore mentioned sections | Not Applicable | Not Applicable |
| 9 | Not Applicable | FIR NO 96/2024, Rajahmundry 3 Town, PS East Godavari District. | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |
| 10 | Not Applicable | FIR NO 95/2024, Tadepalli PS Guntur District | 151 CRPC, On Allegation of Preventive Measures while agitation program to release Mega DSC Notification | Not Applicable | Not Applicable |

"In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency

**Sd/- LAKKARAJU RAMA RAO,**
**23-VISAKHAPATNAM NORTH ASSEMBLY CONSTITUENCY**

## కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ప్రచారం

**ప్రజాశక్తి -కొత్తకోట:**ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థిలను గెలిపించాలని కోరుతూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం రావికమతం మండలం కొత్తకోటలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగత శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, ఎస్వీ నాయుడు తదితరులు మాట్లాడుతూ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకం కింద ప్రతి జాబు కార్డుదారునికి 200 రోజులు పని దినాలు, రోజు కూలి రూ 400 వేతనం కల్పిస్తామన్నారు.షుగర్ ఫ్యాక్టరీలు ప్రైవేట్ పరం కాకుండా కాపాడతామని, ఇల్లు నిర్మాణానికి రూ 5 లక్షలు, ఉచిత గ్యాస్ సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాంబశివరావు, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, రమణాజీ పాల్గొన్నారు.

ప్రచారం చేపడుతున్న శ్రీనివాస్

## కూటమి నేతల ప్రచారం

నక్కపల్లి మండలంలో టిడిపి నేతల ప్రచారం

**ప్రజాశక్తి-నక్కపల్లి:**మండలంలోని దొండ వాక గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఉపాధి కూలీలకు, సముద్ర తీరంలో మత్స్యకారులకు సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. దొండవాక సముద్ర తీరంలో బోటు ఎక్కి వినూత్న రీతిలో నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, మెరుగు నాగేశ్వరరావు, తాతారావు పాల్గొన్నారు.

**అనకాపల్లి డెస్క్:** వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. మండలంలోని నగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లింధన్నారు. రాష్ట్రంలో కనీసం గుంతలు పూడ్చలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, జెడ్పీటీసీ సుకల రమణమ్మ పాల్గొన్నారు.

**గొలుగొండ:**కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గండెం దొరబాబు కోరారు. సిహెచ్.నాగాపురం పంచాయతీ కుమారపురంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై పడిపోయిన చెట్టు

## కేడీ పేటలో భారీ వర్షం

**ప్రజాశక్తి-గొలుగొండ:**మండలంలోని కృష్ణదేవిపేట, ఏఎల్ పురం, కొంకసింగి, సీహెచ్.నాగాపురం, లింగంపేట తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం గాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ప్రజలంతా ఆపసోపాలు పడ్డారు. ఈ వర్షంతో ఒక్కసారిగా వాతావరణం అంతా చల్లబడింది. ఈ గాలులకు ఏఎల్ పురం సమీపంలో నర్సీపట్నం వెళ్లే ప్రధాన రహదారిపై చెట్టు విరిగి పడటంతో ట్రాఫిక్ కు కొంత సేపు అంతరాయం కలిగింది.

## ఎబిఎం కళాశాలలో జాబ్ మేళా

**ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:**స్థానిక ఏబీఎం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, నక్కపల్లి యూనిట్ నిర్వహణలో హెచ్ఆర్ ఐ.నరేష్, వి.నరేంద్రల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇందులో బీఎస్సీలో కెమిస్ట్రీ అభ్యర్థులు 60 మంది హాజరవ్వగా 26 మంది ఎంపికయ్యారు. కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు సహకారంతో ఈ మేళాను నిర్వహించారు.

## జోగులు ముమ్మర ప్రచారం

**ప్రజాశక్తి-కోటవురట్ల:**మండలంలోని చౌడు వాడ, గొట్టువాడ, జగ్గంపేట, రామచంద్రపురం, పందూరు గ్రామాలలో పాయకరావుపేట వైసిపి అభ్యర్థి కంబాల జోగులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నిలుపుతానని, పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల వైసీపీ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలో పలువురు చేరిక

**ప్రజాశక్తి-గొలుగొండ:**మండలంలోని జోగంపేట పంచాయతీలో వైసిపి చెందిన లాలం చినబాబులు నాయకత్వంలో మాజీ సర్పంచ్ సుర్ల సీతరామమూర్తి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి పలు కుటుంబాలు చేరారు.. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.గ్రామ పార్టీ నాయకులు తీరు వల్లే పార్టీని వీడి తెలుగుదేశంలో చేశామని లాలం చినబాబులు తెలిపారు.

**గొలుగొండ:** మండలంలోని లింగంపేటకు చెందిన వార్డు మెంబర్ గవిరెడ్డి అప్పలనాయుడుతో పాటు 10 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వైసీపీ పాలనపై రాష్ట్ర ప్రజలు విసుగుచెంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు,టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇండియా ఫోరం బలపరిచిన విశాఖ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావులను గెలిపించాలని కోరుతూ కంచరపాలెం హైవే సమీపంలోని సాయిబాబాగుడి, శ్రీకనకదుర్గ అమ్మవారి గుడి పరిసర ప్రాంతాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్జిపర్తి శ్రీనివాస్, ఏపీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ పేనమల, పార్టీ 54వ వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాధర్, సోడదాసి సుధాకర్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కుల, మతాలకతీతమైన పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుమీద ఓటేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర విభజన హామీలు నెరవేరుతాయన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

గోపాలపట్నంలో ర్యాలీ చేస్తున్న ఇండియా ఫోరం నాయకులు

## గోపాలపట్నంలో సిపిఐ భారీ ర్యాలీ

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధి బాజీ జంక్షన్ నుంచి గోపాలపట్నం పెట్రోల్ బంక్ వరకు ఇండియా ఫోరం అభ్యర్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డి, పశ్చిమ నియోజకవర్గ సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల ఆధ్వర్యాన ప్రదర్శన సాగింది.

## గణబాబుకు మద్దతుగా క్రీడాకారుల ర్యాలీ

ప్రజాశక్తి -గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పిజివిఆర్.నాయుడు (గణబాబు)కు మద్దతుగా విశాఖపట్నం క్రీడా సంఘాలు గోపాలపట్నం విష్ణుప్రియ ఫంక్షన్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించాయి. విశాఖపట్నం జిల్లాకు చెందిన క్రీడా సంఘాలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హాజరై సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వరరావు, ప్రసాదరావు, జయరామ్, డి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

గణబాబుకు మద్దతు తెలుపుతున్న క్రీడాకారులు

# వైసిపిలో చేరికలు

వైసిపిలో చేరిన వారితో కెకె.రాజు

ప్రజాశక్తి-యంత్రాంగం

**సీతమ్మధార** : తాటిచెట్లపాలెంలోని 45వ వార్డు ఎన్నికల కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు సమక్షంలో కార్పొరేటర్ కంపా హనోక్ ఆధ్వర్యాన తారకరామనగర్, సంతోషిమాతకాలనీ, రామచంద్రానగర్, లక్ష్మినారాయణపురం-2కు చెందిన టిడిపి, బిజెపి, జనసేన నుంచి 200 కుటుంబాలు వైసిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి రమణ, రావూరి రాంబాబు, మైలపల్లి హరి, బిజెపి నాయకులు ఇప్పిలి జనార్ధన, కాయల అప్పలరాజు తదితరులు ఉన్నారు.

26వ వార్డు పరిధి చిన్నూరు, లలితానగర్, రామకృష్ణ నగర్‌కు చెందిన పలువురు టిడిపి జనసేన యూత్ నాయకులు వార్డు వైసిపి నాయకులు బొడ్డేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యాన వైసిపిలో చేరారు. యూత్ అసోసియేషన్లకు చెందిన పవన్, అరుణ్, సారధి, ఇషాక్, వెంకటసురి, తరుణ్, శ్రీను, విజయ్, లోకేష్, మాదేశ్, వంశీ, శంకర్, శ్రీను, తోటపల్లి, తదితరులు ఉన్నారు.

55వ వార్డు ధర్మానగర్‌కు చెందిన వైసిపి మైనార్టీల సంఘ సెక్రటరీ జామి కరుణ ఆధ్వర్యాన పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రాజ్యలక్ష్మి, ప్రసన్న, అమ్మాజీ, లక్ష్మి, భారతి తదితరులు ఉన్నారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, నాయకులు పైడిరమణ, రాయుడు శ్రీను, ఆళ్ల శివగణేష్, సునీల్, 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్.శశికళ తదితరులు పాల్గొన్నారు.

**భీమునిపట్నం :** వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి, వైసిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో ఆనందపురం టిడిపి మండల అధ్యక్షులు బి.శ్రీను, ప్రసాద్, పి.శ్రీనివాస్ తదితరులు వారి అనుచరులతో కలిసి శనివారం వైసిపిలో చేరారు. కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మధురవాడ ఐటి సెజ్ జంక్షన్ వద్ద ఉన్న వైవి సుబ్బారెడ్డి నివాసంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త ముత్తంశెట్టి నందీష్‌బాబు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో వైవి సుబ్బారెడ్డి, ముత్తంశెట్టి

ఆక్సిజన్ టవర్స్‌లో ప్రచారం చేస్తున్న లక్ష్మీనారాయణ

## విద్యావంతులందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : విద్యావంతులందరూ అశ్రద్ధ చేయకుండా ఓటింగ్‌లో పాల్గొనాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వివి.లక్ష్మీనారాయణ కోరారు. సీతమ్మధార రైతుబజార్ సమీపంలోని ఆక్సిజన్ టవర్స్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణాల్లో ఓటింగ్ శాతం గ్రామాల కంటే చాలా తక్కువగా ఉంటుందని, ఇది ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. విద్యావంతులు ఎక్కువగా ఓటింగ్‌కు దూరంగా ఉండటంతో అసమర్థులు అందలం ఎక్కుతున్నారన్నారు. 'టార్చ్ లైట్' గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై**

# సిఎం.రమేష్‌ది మోసపూరిత వాగ్దానం

**- దమ్ముంటే నీతి అయోగ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకుంటామని మోడీ చేత ప్రకటన చేయించాలి**

**- సిపిఎం నాయకులు శ్రీరామ్, శ్రీనివాసరావు**

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలో రైతాంగాన్ని, ప్రజలను తీవ్ర ఆందోళన గురిచేస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై బిజెపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనువాసరావు, అల్లు రాజు, నాయకులు బి.ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీతి అయోగ్ ప్రతిపాదించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆగమేఘాల మీద అమలు చేసిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ యాక్ట్‌పై వాస్తవాలను మరుగునపరిచి, బిజెపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని చెప్పడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. సీఎం రమేష్‌కి దమ్ముంటే త్వరలో అనకాపల్లి వచ్చే ప్రధానమంత్రి మోడీ చేత లాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై నీతి అయోగ్ ప్రతిపాదన వెనక్కి తీసుకుంటామనే మాట చెప్పించాలని సవాల్ చేశారు.

దేశవ్యాప్తంగా బడా కార్పొరేట్లకు భూములు అప్పగించాలని ఉద్దేశంతోనే బిజెపి ప్రభుత్వం నీతి అయోగ్ సూచన మేరకే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వమే ఈ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తుందన్నారు. దీన్ని తప్పుదారిపట్టిస్తూ సీఎం రమేష్ రావికమతంలో తాను గెలిస్తే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తానని ప్రకటించడం ప్రజలను, రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. బ్యాంకులను మోసం చేసిన సీఎం రమేష్‌కి ఓటర్లను మోసం చేయడం వెన్నుతో పెట్టిన విద్యగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇటువంటి కల్లి బొల్లి మాటలు మాని ప్రజలకు నిజాలు తెలపాలని డిమాండ్ చేశారు. ఇలాంటివారిని నమ్మి ఓట్లు వేస్తే మోసపోతామని, మోసం, దగా కోరైన సీఎం రమేష్‌ని ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మనుమరాలి సహాయంతో ఎండలో వెళ్తున్న వృద్ధురాలు

## పింఛన్ల కోసం లబ్ధిదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి-మునగపాక : ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ల కోసం లబ్ధిదారులు శనివారం కూడా ఇక్కట్లు పడ్డారు. కొందరు ఆటోల్లోనూ, మరికొందరు కుటుంబీకుల సహాయంతో మండుటెండలో సైతం నడుచుకుంటూ మండలక కేంద్రంలోని బ్యాంకులకు చేరుకున్నారు. వయోభారం మీద పడి నడవలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధుల ఇంటికి వద్దకు వచ్చి పింఛను అందజేసి ఉంటే బాగుండేదని పలువురు వృద్ధులు ఆవేదన వెలిబుచ్చారు

## గ్రావెల్ అక్రమ తవ్వకాలు ఆపాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం పూడిమడకలో తాముసాగు చేసుకుంటున్న భూముల్లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 134/2లో గత 40 ఏళ్లుగా ఏడు ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, అయితే ఈ భూముల్లో ప్రభుత్వం ఫిషింగ్ జట్టి నిర్మాణం నిమిత్తం అని చెప్పి అక్రమంగా తమ సాగు భూముల్లో ఏపీ మారిటైమ్ బోర్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వుతున్నారని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పేర్ల మంగమ్మ, పేర్ల బాపనమ్మ, అంగ కామేశ్వరి, చాపల లక్ష్మి తదితరులు ఉన్నారు.

## 'మన ఓటు-మన హక్కు' కరపత్రం విడుదల

ప్రజాశక్తి-అనకాపల్లి : 'మన ఓటు-మనహక్కు' నినాదంతో సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ముద్రించిన కరపత్రాన్ని ఆ సంస్థ కార్యాలయంలో అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యాన శనివారం విడుదల చేశారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ ప్రతినిధులు వినకోట నీలేశ్ గుప్తా, పట్నాల కృష్ణ మోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, కొత్తూర్తి రామారావు, ఉజ్జి హైమావతి పాల్గొన్నారు.

## బూడిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -చోడవరం : దాడులకు పాల్పడుతున్న అనకాపల్లి వైసిపి ఎంపీ అభ్యర్థి బోడి ముత్యాల నాయుడుపై ఎలక్షన్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని సినీ నిర్మాత నటి కుమార్ డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థి బూడి రవికుమార్ అనుచరులపై ముత్యాల నాయుడు వర్గీయులు దాడి చేయడం దారుణమన్నారు.

## 11 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎపిక్ కార్డు లేదా 11 రకాల గుర్తు కార్డుల ద్వారా ఓటు హక్కును వినియోగించకోవచ్చని డిఆర్ఒ బి.దయానిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ జాబ్ కార్డు, బ్యాంకు / పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన ఫొటోగ్రాఫ్‌తో ఉన్న పాస్ పుస్తకం, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ అయిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐచే జారీ చేయబడిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్ పోర్ట్, ఫోటోగ్రాఫ్ వున్న పింఛను డాక్యుమెంట్, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ / పిఎస్‌యులు / ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు జారీ చేసిన ఫోటోగ్రాఫ్‌తో ఉన్న సర్వీసు ఐడెంటిటీ కార్డులు, ఎంపీలు/ ఎంఎల్ఎలు / ఎంఎల్‌సిలకు జారీ చేసిన అధికార గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు (యుడిఐడి) కార్డ్, భారత సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీచేసిన ధ్రువ పత్రాలతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.

## అతుల్ కుమార్ అంజన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : సీపీఐ జాతీయ నాయకులు, రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి చెందడం కార్మిక, కర్షక లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. సిపిఐ కార్యాలయంలో శనివారం అంజన్‌కు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన మహోన్నత రైతు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప పోరాట యోధుడు అతుల్ కుమార్ అంజన్ అని తెలిపారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో చేరిన నాటి నుండి ఇప్పటి వరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాల నిర్వహించడమే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్తిబాబు, పోతురాజు, సత్యనారాయణ, రమణ, నూక రాజు, సూరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.